


**హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట**

# కావలి

**మూలవాక్యము:- మత్త 27:36**

**అంతట వారక్కడ కూర్చుండి ఆయనకు కావలి యుండిరి.**

దేవుడు తన స్వరూపమందు తన పోలికచొప్పున నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊది జీవాత్మ గా చేశారు. పిదప ఆ నరుని దేవుడు ఏదేను తోటలో ఉంచాడు. తోటను సేద్యపరుచుటకును దాని "కాచుటకును" దానిలో ఉంచెను. (ఆది 2:7,8,15) అంటే మొదట నరుని నిర్మించినప్పుడు దేవుడు అతనికి నియమించిన రెండు ప్రాముఖ్యమైన పనులలో కావలి కాయడం ఒకపని అని అర్థమౌతుంది. శత్రువు గాని దొంగ గాని మన స్థావరములలో ప్రవేశించకుండా జాగ్రత్తపడుట కు కావలి ఉంచడం జరుగుతుంది. అలాగే మనకు సంబంధించినవి అవి వస్తువులైన, వాహనాలైనా... ఏవి కూడా ఇతరులు తస్కరించే అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త పడుటకు కావలి ఉంచడం జరుగుతుంది.

ఉదా:- రైలు గాని బస్ లో గాని ప్రయాణించేటప్పుడు మన వాళ్లందరూ నిద్రపోతుంటే లగేజ్ ఎవరైన ఎత్తుకెళ్తారేమో అని మనం కాపలాగా మేల్కొని ఉంటాం.

- **కాపరి వారి బాధ్యతలు:-**

**1. కాపు (కాపలాకాయుట):- యిర్మీ 6:17**

మిమ్మును కాపు కాయుటకు నేను కావలి వారిని ఉంచియున్నాను;ఆలకించుడి, వారు చేయు బూర ధ్వని వినబడుచున్నది.

**2. తాను చూచిన దానిని (సమాచారాన్ని) రాజునకు తెలియజేయుట:- 2రాజు 9:20**

అప్పుడు కావలి వాడు- వీడును వారిని కలిసికొని తిరిగి రాక నిలిచెను. మరియు అతడు వెఱ్ఱి తోలడము తోలుచున్నాడు గనుక అది నింషీ కుమారుడైన యెహూ తోలడమువలనే యున్నదనెను.

**మత్త 28:11** వారు వెళ్లుచుండగా కావలివారిలో కొందరు పట్టణములోనికి వచ్చి జరిగిన సంగతున్నిటిని ప్రధాన యాజకులతో చెప్పిరి.

**3. కీడు వచ్చినప్పుడు బాకా ఊది జనులను హెచ్చరించుట:- యెహె 33:6**

అయితే కావలి వాడు ఖడ్గము వచ్చుట చూచియు బాకా ఊదనందు చేత జనులు అజాగ్రత్తగా ఉండుటయు, ఖడ్గము వచ్చి వారిలో ఒకని ప్రాణము తీయుటయు తటస్థించిన యెడల వాడు తన దోషమును బట్టిపట్టబడినను, నేను కావలి వానియొద్ద వాని ప్రాణమును గూర్చి విచారణచేయుదును.

- **పరిశుద్ధ గ్రంథంలో వేటి కొరకు కావలి ఉంచబడిందో వాక్యములో చూద్దాం.**

**1. ఇంటికి కావలి:- ప్రసంగి 12:3**

ఆ దినమున ఇంటి కావలివారు వణకుదురు, బలిష్ఠులు వంగుదురు, విసరువారు కొద్ది మంది యగుటచేత పని చాలించుకొందురు, కిటికీలలో గుండ చూచువారు కానలేక యుందురు.

1సమూ 16:21 దావీదు సౌలు దగ్గరకు వచ్చి అతని యెదుట నిలువబడగా అతని యందు సౌలునకు బహు ఇష్టము పుట్టెను. అతడు సౌలు ఆయుధములను మోయువాడాయెను.

**2. దేవుని మందిరమునకు కావలి:- 1దిన 9:24,27**

గుమ్మముల కావలి వారు నాలుగు దిశలను, అనగా తూర్పునను పడమరను ఉత్తరమునను దక్షిణమునను ఉండిరి.

వారు దేవుని మందిరమునకు కావలి వారు గనుక వారి కాపురములు దాని చుట్టు ఉండెను. ప్రతి ఉదయమున మందిరపు వాకిండ్లను తెరచుపని వారిదే.

- **దేవుని మందిరమునకు లేవీయులు కావాలి:- 1దిన 9:24**

గుమ్మముల కావలి వారు నాలుగు దిశలను, అనగా తూర్పునను పడమరను ఉత్తరమునను దక్షిణమునను ఉండిరి.

- **దేవుని మందిరమునకు యాజకులు కావాలి:- యెహె 40:45**

అప్పుడతడు నాతో ఇట్లనెను దక్షిణపు తట్టు చూచు గది మందిరమునకు కావలి వారగు యాజకులది.

**3. రాజ మందిరమునకు కావలి:- 2రాజు 11:5**

మీరు చేయవలసినదేమనగా, విశ్రాంతి దినమున లోపల ప్రవేశించు మీరు మూడు భాగములై యొకభాగము రాజ మందిరమునకు కావలి కాయువారై యుండవలెను.

**4. రాజు ఉపపత్నులకు కావలి:- 2సమూ 20:3**

దావీదు యెరూషలేములోని తన నగరికి వచ్చి, తన యింటికి తాను కాపుగా నుంచిన తన ఉపపత్నులైన పది మంది స్త్రీలను తీసికొని వారిని కావలిలో ఉంచి వారిని పోషించుచుండెను గాని వారి యొద్దకు పోకుండెను; వారు కావలి యందుంచబడిన వారై బ్రతికినంతకాలము విధవరాండ్ర వలె ఉండిరి.

**5. చెరసాలకు కావలి:- అపో.కా 5:23**

చెరసాల బహు భద్రముగా మూసియుండుటయు, కావలి వారు తలుపుల ముందర నిలిచియుండుటయు చూచితిమి గాని తలుపులు తీసినప్పుడు లోపల మాకొకడైనను కనబడలేదని వారికి తెలిపిరి.

అపో.కా 12:6 హేరోదు అతనిని వెలుపలికి తీసికొని రావలెనని యుండగా, ఆ రాత్రియే పేతురు రెండు సంకెళ్లతో బంధింపబడి యిద్దరు సైనికుల మధ్య నిద్రించుచుండెను; మరియు కావలి వారు తలుపు ఎదుటచెరసాల కాచుకొనుచుండిరి.

**6. సమాధికి కావలి:- మత్త 28:4**

అతనికి భయపడుట వలన కావలి వారు వణకి చచ్చిన వారి వలె నుండిరి.

**7. దుర్గమునకు కావలి:- నహూ 2:1**

లయకర్త నీ మీదికి వచ్చుచున్నాడు, నీ దుర్గమునకు కావలికాయుము, మార్గములో కావలియుండుము, నడుము బిగించుకొని బహు బలముగా ఎదిరించుము.

**8. పట్టణమునకు కావలి:- పరమ 3:3**

పట్టణము నందు సంచరించు కావలి వారు నాకెదురు పడగా మీరు నా ప్రాణ ప్రియుని చూచితిరా? అని నేనడిగితిని.

**పరమ 5:7** పట్టణములో తిరుగు కావలి వారు నాకెదురుపడి నన్ను కొట్టి గాయపరచిరి. ప్రాకారము మీది కావలి వారు నా పైవస్త్రమును దొంగిలించిరి.

**9. దండుకు కావలి:- 1సమూ 13:23**

ఫిలిష్తీయుల దండు కావలివారు కొందరు మిక్మషు కనుమకు వచ్చిరి.

**10. పాతాళమునకు కావలి:- 2పేతు 2:4**

దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళలోక మందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను.

- **మనకు ఎవరు కావలి:-**

**1. దేవుడు మనకు కావలిగా ఉండాలి:- (హృదయమునకు, తలంపులకు):- ఫిలి 4:7**

అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును.

**2. పెదవులకు, ద్వారమునకు:- కీర్త 141:3**

యెహోవా, నా నోటికి కావలియుంచుము. నా పెదవుల ద్వారమునకు కాపు పెట్టుము.

**3. వివేచన మనకు కావలిగా ఉండాలి:- సామె 2:11**

బుద్ధి నిన్ను కాపాడును. వివేచన నీకు కావలి కాయును.

**4. కావలి వాని నిరీక్షణ - ఉదయము తప్పక కలుగుతుందని కనిపెట్టుట:- కీర్త 130:6**

కావలి వారు ఉదయము కొరకు కనిపెట్టుట కంటె ఎక్కువగా నా ప్రాణము ప్రభువు కొరకు కనిపెట్టుచున్నది . కావలివారు ఉదయము కొరకు కనిపెట్టుట కంటె ఎక్కువగా నా ప్రాణము కనిపెట్టుచున్నది.

**ముగింపు:-**

ప్రియ సహోదరుడా, సహోదరీ దేవుడు నిన్ను కూడా కావలి వానిగా నియమించియున్నాడు. నీవు నీ కుటుంబానికి, నీ పిల్లలకు, అన్నదమ్ములకు, అక్క చెల్లెంద్రకు, మంధువులకు, స్నేహితులకు కావలి వాడనని వాక్యము తెలియజేస్తుంది. యెహె 3:17 నరపుత్రుడా, ఇశ్రాయేలీయులకు కావలిగా నేను నిన్ను నియమించియున్నాను. కాబట్టి నీవు నా నోటి మాట ఆలకించి నేను చెప్పినదానినిబట్టి వారిని హెచ్చరిక చేయుము. యెహె 33:7-9 గనుక వాక్య విరుద్ధమైన జీవితము నీ వారి నందరిని ప్రభువు పేరట హెచ్చరించే బాధ్యత దేవుడు నీకు అప్పగించియున్నాడని జ్ఞాపకం చేస్తున్నాను. వారి ఆత్మలు నశిస్తే దానికి దేవుడు నిన్ను లెక్క అడుగుతాడని గుర్తించుకో

**ఆది 4:9** యెహోవా– నీ తమ్ముడైన హేబెలు ఎక్కడున్నాడని కయీను నడుగగా అతడు– నే నెరుగను నాతమ్మునికి నేను కావలి వాడనా అనెను.

గనుక నీకప్పగించి కావలి వాని పనిని నీవు జాగ్రత్తగా పూర్తి చేసి యజమానుడైన యేసయ్యకు లెక్క అడిగినప్పుడు ధైర్యముగా లెక్క అప్పగింపగలిగిన స్థితి దేవుడు నీకు అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నాను. అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక.

ఆమేన్...